https://siddipettimes.com


# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 | సంచిక -352 | తెలంగాణ | శనివారం | తేదీ: 30.05.2026 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3




ఐపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లిన గుజరాత్ 2లో..



## నీట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

- అత్యున్నత స్థాయి కమిటీ ఉన్నా ప్రశ్నపత్రం ఎలా లీకైందని కేంద్రానికి సుప్రీం ప్రశ్న
- ఎన్నో వ్యయప్రయాసల కోర్చి చదివిన విద్యార్థులను నిరాశకు గురిచేయడం సరికాదని వ్యాఖ్య
- లీకేజీ వ్యవహారాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్న ప్రధాని మోదీ: తుషార్ మెహతా
- 2027 నుంచి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) నిర్వహిస్తామన్న ఎన్టీఏ 2లో..

ఢిల్లీ : వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు శుక్రవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పరీక్ష నిర్వహణను పర్యవేక్షించేందుకు అత్యున్నత స్థాయి కమిటీ ఉన్నప్పటికీ పేపర్ ఎలా లీకైందని కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించింది. ఈ వైఫల్యం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అత్యంత బాధాకరమైనదని జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఆలోక్ ఆరాధేలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది.

# 10 రోజులకోసారి కార్యకర్తలను కలుస్తా

## క్షేత్రస్థాయి కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా

- మంత్రులు, ప్రజాప్రతినిధులు వారంలో ఒకరోజు నియోజకవర్గాలకు వెళ్లాలని ఆదేశం 2లో..
- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి
- ఎమ్మెల్యేలు వ్యక్తిగత ప్రచారం పక్కనబెట్టి, పార్టీ కోసం పనిచేయాలని హెచ్చరిక




సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29 : క్షేత్రస్థాయి కార్యకర్తలను తాను 10 రోజులకోసారి కలుస్తానని, నెలలో మూడు రోజులు వారి కోసమే సమయం కేటాయిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు తాము ఇన్‌ఛార్జిగా ఉన్న జిల్లాలకు ప్రతి 10 రోజుల్లో ఒకరోజు వెళ్లి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆదేశించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు వారంలో ఒకరోజు నియోజకవర్గాలకు వెళ్లి కార్యకర్తలను కలవాలని, ఎవరు ఎక్కడికి వెళ్లాలనేది పీసీసీ అధ్యక్షుడే నిర్ణయిస్తారని చెప్పారు. గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.



## ఇందిరమ్మ గృహాలు రెఫరెండంగానే వచ్చే ఎన్నికలు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్
- బిఆర్ఎస్ పదేళ్ల పాలన కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని వెల్లడి
- హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక.. కేటీఆర్‌కు సవాల్ విసిరిన మంత్రి 2లో..
- పట్టణ ప్రాంతాల్లో వాస్తు, మౌలిక సదుపాయాలతో 10 అంతస్తుల వరకు భవనాల నిర్మాణం




## రైతు డిస్కం ఏర్పాటుపై ఈఆర్‌సీ బహిరంగ విచారణ

- భారాస వ్యతిరేకత.. కాంగ్రెస్ మద్దతు
- కొత్త డిస్కం ప్రైవేటీకరణ కుట్రలో భాగమేనని మండిపడిన జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, కవిత
- వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు మేలు చేయడానికేనని స్పష్టం చేసిన కాంగ్రెస్ నేతలు 2లో..
- తెలంగాణ డిస్కంల సంచిత నష్టాలు రూ.69,741 కోట్లకు చేరాయన్న సీఎండీ ముషారఫ్

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29 : తెలంగాణలో కొత్తగా ప్రతిపాదించిన రైతు డిస్కంకు లైసెన్స్ జారీ చేసే అంశంపై విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) శుక్రవారం మండలి కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించింది. ఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జున, సభ్యులు శ్రీనివాసరావు, రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ విచారణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారాస నేతల మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరిగాయి. రైతు డిస్కంకు ఎట్టిపరిస్థితుల్లోనూ లైసెన్స్ జారీచేయవద్దని భారాసకు చెందిన మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత వాదించగా.. రైతులకు మేలు చేసే ఈ వ్యవస్థకు అనుమతి ఇవ్వాలని వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గట్టిగా కోరారు.




## ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణపై కేంద్రం వివక్ష

- మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజం
- రాష్ట్రంలో వరి ఉత్పత్తి 28 శాతం పెరిగితే.. కేంద్రం సేకరణ లక్ష్యంలో 35 శాతం కోత విధింపు 2లో..
- యాసంగి కొనుగోళ్లలో 60 శాతం వాటాతో దేశ ఆహారభద్రతకు తెలంగాణ వెన్నెముకగా నిలుస్తోందని వెల్లడి
- రాజకీయాలు ఆపి, రాష్ట్ర ధాన్యాన్ని కేంద్రం పూర్తిగా సేకరించేలా చూడాలని బీజేపీ నేతలకు సవాల్

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29 : ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై తీవ్ర వివక్ష చూపిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు ఢిల్లీ వెళ్లి పరిస్థితిని వివరించినప్పటికీ కేంద్ర వైఖరిలో మార్పు రాలేదన్నారు. సచివాలయంలో శుక్రవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్‌లతో కలిసి నిర్వహించిన సమావేశంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.



## దేశంలో ఈసారి తక్కువ వర్షపాతమే

- ఐఎండీ అంచనా
- ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షా లే కురిసే అవకాశం
- దీర్ఘకాలిక సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 90 శాతం వర్షపాతమే నమోదయ్యే ఛాన్స్ 2లో..
- రానున్న ఏడు రోజుల్లో కేరళ తీరాన్ని తాకనున్న నైరుతి రుతుపవనాలు

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29 : దేశంలో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్-సెప్టెంబరు) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. 1971 నుంచి 2020 వరకు సేకరించిన గణాంకాల ఆధారంగా లెక్కించిన దీర్ఘకాలిక సగటు (ఎల్‌పీఏ) 87 సెంటీమీటర్లతో పోలిస్తే.. ఈ సీజన్‌లో కేవలం 90% వర్షమే కురిసే అవకాశాలు ఉన్నాయని శుక్రవారం వెల్లడించింది. అయితే, రానున్న ఏడు రోజుల్లోనే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకనున్నట్లు వాతావరణ శాఖ ఒక సానుకూల వార్తను కూడా పంచుకుంది.

# హామీల అమలు మరిచి ఉయ్యాలో..



## బతుకమ్మ ఆడి నిరసన తెలిపిన ఉపాధి హామీ కూలీలు

సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 29: అధికారంలోకి వచ్చి ఉయ్యాలో.. హామీల అమలు మరిచి ఉయ్యాలో... అంటూ ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో నిరసన రూపంగా మారిన బతుకమ్మను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యానికి నిరసన రూపంగా ఉపాధి హామీ కూలీలు మరోసారి మలుచుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజు పల్లిలో ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని బతుకమ్మ ఆట పాట రూపంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం కొండంరాజుపల్లిలో పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలు విరామ సమయంలో బతుకమ్మ ఆడుతూ నిరసనను తెలిపారు. 2లో..



# దేశంలో ఈసారి తక్కువ వర్షపాతమే

**-ఐఎండీ అంచనా**
**-ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షా లే కురిసే అవకాశం**
**-దీర్ఘకాలిక సగటు (ఎల్‌పీఏ)లో కేవలం 90 శాతం వర్షపాతమే నమోదయ్యే ఛాన్స్**
**-రానున్న ఏడు రోజుల్లో కేరళ తీరాన్ని తాకనున్న నైరుతి రుతుపవనాలు**
**-తీవ్రమైన వడగాలుల ప్రభావంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్‌జీటీ నోటీసులు**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29 :**

దేశంలో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్‌సెప్టెంబరు) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. 1971 నుంచి 2020 వరకు సేకరించిన గణాంకాల ఆధారంగా లెక్కించిన దీర్ఘకాలిక సగటు (ఎల్‌పీఏ) 87 సెంటీమీటర్లతో పోలిస్తే.. ఈ సీజన్‌లో కేవలం 90% వర్షమే కురిసే అవకాశాలు ఉన్నాయని శుక్రవారం వెల్లడించింది. అయితే, రానున్న ఏడు రోజుల్లోనే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకనున్నట్లు వాతావరణ శాఖ ఒక సానుకూల వార్తను కూడా పంచుకుంది. ఐఎండీ తాజా అంచనాల ప్రకారం.. జూన్‌సెప్టెంబరు మధ్య ఒక్క ఈశాన్య భారత్‌లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదవుతుందని, దేశవ్యాప్తంగా మిగిలిన ప్రాంతాలన్నీ సాధారణం కంటే తక్కువ వర్షపాతంతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందని తెలిసింది. ముఖ్యంగా జూన్ నెలలో దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం ఎల్‌పీఏలో 92% కంటే తక్కువే ఉంటుందని పేర్కొంది. జూన్‌లో ఎల్ నినో పరిస్థితులు బలహీనంగా ఉన్నప్పటికీ, సెప్టెంబరు నాటికి అవి మధ్యస్థాయి నుంచి బలంగా మారే ప్రమాదం ఉందని, అలాగే జూన్ నెలలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు యూపీ, హరియాణా, పంజాబ్, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గుజరాత్ వంటి పలు రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువే నమోదవుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. మరోవైపు దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో వడగాలుల తీవ్రత విపరీతంగా పెరిగిపోతుండటంపై జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) తీవ్రంగా స్పందించింది. తీవ్రమైన వడగాలుల కారణంగా ప్రజల ఆరోగ్యం, ఉత్పాదకతపై పడుతున్న ప్రతికూల ప్రభావాలపై వచ్చిన కథనాలను సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా వడగాలుల నివారణ చర్యలపై తదుపరి విచారణ తేదీ అయిన ఆగస్టు 18 లోపు పూర్తి వివరాలతో ప్రమాణ పత్రం సమర్పించాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు యూపీ, రాజస్థాన్, గుజరాత్ సహా పలు రాష్ట్రాలను, అటవీపర్యావరణ శాఖలను ఎన్‌జీటీ ఆదేశించింది.

# ఐపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లిన గుజరాత్

**-రాజస్థాన్ కల చెదిరింది!**
**-క్వాలిఫయర్ 2లో రాజస్థాన్ రాయల్స్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపు**
**-కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత సెంచరీ.. సాయి సుదర్శన్ హాఫ్ సెంచరీ**
**-రాజస్థాన్ బ్యాటర్ సూర్యవంశీ 96 పరుగుల పోరాటం వృధా**
**-రేపు ఆర్సీబీతో గుజరాత్ టైటిల్ ఫైట్**

**ముల్లాన్‌పూర్ :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (104) బాధ్యతాయుతంగా ఆడి అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. సాయి సుదర్శన్ అర్ధసెంచరీతో రాణించాడు. రాజస్థాన్ నిర్దేశించిన 215 పరుగుల భారీ లక్ష్యాన్ని గుజరాత్ మరో 8 బంతులు మిగిలి ఉండగానే కేవలం 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ ఏ దశలోనూ తడబడలేదు. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ తొలి వికెట్‌కు 167 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను రాజస్థాన్ నుంచి లాగేసుకున్నారు. ముఖ్యంగా గిల్, రాజస్థాన్ బౌలర్లను ఊచకోత కోశాడు. కేవలం 53 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 104 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు సాయి సుదర్శన్ 32 బంతుల్లో 58 పరుగులు చేశాడు. వీరిద్దరూ అవుటైన తర్వాత రాహుల్ తెవాటియా (17 నాటౌట్) తనదైన శైలిలో మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. కేవలం 9 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే, యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ వీరోచిత ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. కేవలం 47 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 96 పరుగులు చేసి తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. అతనికి రవీంద్ర జడేజా (45 నాటౌట్) చక్కటి సహకారం అందించాడు. చివర్లో డొనోవన్ ఫెరీరా (11 బంతుల్లో 38) విధ్వంసం సృష్టించడంతో రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు సాధించింది. గుజరాత్ బౌలర్లలో జాసన్ హోల్డర్, కగిసో రబాడ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఈ విజయంతో గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కు అర్హత సాధించగా, రాజస్థాన్ రాయల్స్ ప్రస్థానం టోర్నీలో ముగిసింది. మే 31న (ఆదివారం) జరిగే టైటిల్ పోరులో గుజరాత్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో తలపడనుంది.

# ఇందిరమ్మ గృహాలు రిఫరెండంగానే వచ్చే ఎన్నికలు

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్**
**-బిఆర్ఎస్ పదేళ్ల పాలన కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని వెల్లడి**
**-హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక; కేటీఆర్‌కు సవాల్ విసిరిన మంత్రి**
**-పట్టణ ప్రాంతాల్లో వాస్తు, మౌలిక సదుపాయాలతో 10 అంతస్తుల వరకు భవనాల నిర్మాణం**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29 :**

ఇందిరమ్మ గృహాల నిర్మణమే రిఫరెండంగా రాబోయే శాసనసభ ఎన్నికలు ఉంటాయని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం గృహనిర్మాణశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల భారాస పాలనలో పట్టణాల్లో నిర్మించిన ఇళ్ల కంటే కాంగ్రెస్ ప్రభుత్వమే ఎక్కువ గృహాలను నిర్మిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో భారాస కంటే కాంగ్రెస్ ఎక్కువ ఇళ్లు కడితే వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సవాల్ విసిరారు. అవినీతి కేసుల నుంచి తప్పించుకునేందుకే దిల్లీలో భాజపా నేతల ముందు మోకరిల్లారని మండిపడ్డారు. భారాస పదేళ్లలో గ్రామాల్లో కట్టిన ఇళ్ల కన్నా.. మూడు రెట్లు ఎక్కువ గృహాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే నిర్మించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో చిత్తశుద్ధితో రెండున్నరేళ్లలో గ్రామాల్లో 4.5 లక్షల గృహాల నిర్మాణాలను ప్రారంభించామని, జూన్ 1న మరో 2.5 లక్షల ఇళ్ల నిర్మాణ పనులను మొదలుపెట్టబోతున్నామని మంత్రి వెల్లడించారు. అలాగే హైదరాబాద్‌లో తొలివిడతలో భాగంగా లక్ష గృహాలను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రూపొందించిన నమూనా డిజైన్లను పరిశీలించిన మంత్రి, పట్టణ ప్రాంతాల్లోని స్థానిక పరిస్థితుల ఆధారంగా 10 అంతస్తుల వరకు భవనాలు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దేశానికే ఆదర్శంగా ఉండేలా అర్బన్ హౌసింగ్ నమూనాను తీసుకువస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. పట్టణాల్లో నివసించే పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా, రాబోయే 40 నుంచి 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో మౌలిక సదుపాయాలతో పాటు వాస్తు అంశాలకు, పార్కింగ్, షాపుల కేటాయింపునకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, అక్కడి ప్రజలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇస్తామని, త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి తుది డిజైన్లు ఖరారు చేసి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ గృహాలు రిఫరెండంగానే వచ్చే ఎన్నికలు

**నీట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం**
**-అత్యున్నత స్థాయి కమిటీ ఉన్నా ప్రశ్నపత్రం ఎలా లీకైందని కేంద్రానికి సుప్రీం ప్రశ్న**
**(సీబీటీ) నిర్వహిస్తామన్న ఎన్టీఏ**

**ఢిల్లీ :** వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్‌యూజీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు శుక్రవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పరీక్ష నిర్వహణను పర్యవేక్షించేందుకు అత్యున్నత స్థాయి కమిటీ ఉన్నప్పటికీ పేపర్ ఎలా లీకైందని కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించింది. ఈ వైఫల్యం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అత్యంత బాధాకరమైనదని జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఆలోక్ ఆరాధేలతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి నీట్‌కు సన్నద్ధమైన యువతను నిరాశకు గురిచేయటం ఎంతమాత్రం సరికాదని పేర్కొంటూ, ఎన్టీఏ రద్దు, నీట్ నిర్వహణలో మార్పులు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్టీఏలో సంస్కరణల కోసం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ ఛైర్‌పర్సన్ డా.కె.రాధాకృష్ణన్ సమాధానంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఉన్నత స్థాయి కమిటీ ఉన్నా నీట్ పేపర్ లీకైందంటే ఆ కమిటీ ఇచ్చిన సిఫార్సుల్లోనే లోపాలు ఉండొచ్చని, లేదా ఆ సిఫార్సులను క్షేత్రస్థాయిలో సరిగ్గా అమలు చేసి ఉండకపోవచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ వ్యవహారానికి సంబంధించిన తదుపరి విచారణను అత్యున్నత న్యాయస్థానం జులై రెండో వారానికి వాయిదా వేసింది. మరోవైపు నీట్‌యూజీ రీ షెడ్యూల్డ్ పరీక్ష ప్రక్రియతో పాటు లీకేజీ వ్యవహారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు ఈ సందర్భంగా తెలియజేశారు. ఇదే సమయంలో నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై ఎన్టీఏ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఉన్నత స్థాయి కమిటీ సూచనల మేరకు ఇకపై సాంప్రదాయ పేపర్, పెన్ను విధానానికి స్వస్తి చెబుతున్నట్లు వెల్లడించింది. ఇందులో భాగంగానే రాబోయే 2027 సంవత్సరం నుండి నీట్ పరీక్షను ఆన్‌లైన్ విధానంలో అంటే కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)గా నిర్వహిస్తామని ఎన్టీఏ తన అఫిడవిట్‌లో స్పష్టం చేసింది.

# 10 రోజులకోసారి కార్యకర్తలను కలుస్తా

**-క్షేత్రస్థాయి కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా**
**-మంత్రులు, ప్రజాప్రతినిధులు వారంలో ఒకరోజు నియోజకవర్గాలకు వెళ్లాలని ఆదేశం**
**-ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి**
**-ఎమ్మెల్యేలు వ్యక్తిగత ప్రచారం పక్కనబెట్టి, పార్టీ కోసం పనిచేయాలని హెచ్చరిక**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29 :**




క్షేత్రస్థాయి కార్యకర్తలను తాను 10 రోజులకోసారి కలుస్తానని, నెలలో మూడు రోజులు వారి కోసమే సమయం కేటాయిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు తాము ఇన్‌ఛార్జిగా ఉన్న జిల్లాలకు ప్రతి 10 రోజుల్లో ఒకరోజు వెళ్లి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆదేశించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు వారంలో ఒకరోజు నియోజకవర్గాలకు వెళ్లి కార్యకర్తలను కలవాలని, ఎవరు ఎక్కడికి వెళ్లాలనేది పీసీసీ అధ్యక్షుడే నిర్ణయిస్తారని చెప్పారు. గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ క్యాడర్ సోషల్ మీడియా వారియర్లుగా మారి పార్టీ కోసం అద్భుతంగా పనిచేసిందని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు జమీందార్లలా తయారయ్యారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో కేవలం తమ వ్యక్తిగత ప్రచారం చేసుకోవడమే తప్ప, పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ ప్రయోజనాల కోసం సోషల్ మీడియాను ఎలా వినియోగించాలనే అంశంపై ఎమ్మెల్యేలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్)పై పార్టీ నాయకులంతా సమన్వయంతో పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారు. నేతలు క్షేత్రస్థాయికి వెళ్తేనే కార్యకర్తలు పోలింగ్ బూత్ స్థాయిలో యాక్టివ్ అవుతారన్నారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించాలని, నగరంలోని 15 నియోజకవర్గాల్లో 'సర్'పై ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మహిళా కాంగ్రెస్ తరపున క్లస్టర్ల వారీగా భేటీలు నిర్వహించాలని స్పష్టం చేశారు. 'సర్' ప్రక్రియలో భాగంగా ఓట్ల తొలగింపు వల్ల సామాన్యులు, లంబాడీలు, ఆదివాసీలు, వలస కార్మికులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోకుండా నాయకులు పూర్తి అవగాహనతో పనిచేయాలన్నారు. గతంలో డిజిటల్ సభ్యత్వాల్లో కీలక పాత్ర పోషించిన వారిని ఇప్పుడు ఈ ఓటర్ల సవరణ ప్రక్రియలో ఉపయోగించుకోవాలని, 119 అసెంబ్లీ, 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో దీని పర్యవేక్షణకు ఇన్‌ఛార్జులను నియమించాలని ఆదేశించారు. అసెంబ్లీ ఇన్‌ఛార్జులు క్షేత్రస్థాయిలో ఉంటే ఒక్క ఓటు కూడా అన్యాయంగా తొలగించకుండా చూడొచ్చని నొక్కి చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, పార్టీ తరపున ఉన్న వేల మంది సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు వలస కార్మికుల ఓట్లు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ విషయంలో పీసీసీ మాజీ అధ్యక్షుల సలహాలు కూడా తీసుకోవాలన్నారు. కాగా, ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలోపేతంపై సీఎం ప్రత్యేకంగా ప్రశ్నించారు. అక్కడ పోలింగ్ బూత్ ఏజెంట్ల నియామకాలు ఇంకా ఎందుకు పూర్తి కాలేదని నాయకులను రేవంత్ రెడ్డి నిలదీసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# రైతు డిస్కం ఏర్పాటుపై ఈఆర్‌సీ బహిరంగ విచారణ

**-భారాస వ్యతిరేకత.. కాంగ్రెస్ మద్దతు**
**-కొత్త డిస్కం ప్రైవేటీకరణ కుట్రలో భాగమేనని మండిపడిన జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, కవిత**
**-వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు మేలు చేయడానికేనని స్పష్టం చేసిన కాంగ్రెస్ నేతలు**
**-తెలంగాణ డిస్కంల సంచిత నష్టాలు రూ.69,741 కోట్లకు చేరాయన్న సీఎండీ ముషారఫ్**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29 :**

తెలంగాణలో కొత్తగా ప్రతిపాదించిన రైతు డిస్కంకు లైసెన్స్ జారీ చేసే అంశంపై విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) శుక్రవారం మండలి కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించింది. ఈఆర్‌సీ ఛైర్మన్ జస్టిస్ నాగార్జున, సభ్యులు శ్రీనివాసరావు, రఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ విచారణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారాస నేతల మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరిగాయి. రైతు డిస్కంకు ఎట్టిపరిస్థితుల్లోనూ లైసెన్స్ జారీచేయవద్దని భారాసకు చెందిన మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత వాదించగా.. రైతులకు మేలు చేసే ఈ వ్యవస్థకు అనుమతి ఇవ్వాలని వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గట్టిగా కోరారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ పంపిణీ వ్యవస్థ పునరుద్ధరణ పథకంలో చేరి, బడా కంపెనీలకు మేలు చేయడానికే రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడో డిస్కంను ఏర్పాటు చేస్తోందని మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. లాభాల్లో ఉన్న పాత డిస్కంలను వదిలేసి, అప్పులు ఉన్న రైతు డిస్కంను ఏర్పాటు చేయడం ప్రైవేటీకరణ కుట్రలో భాగమేనన్నారు. ఉచిత విద్యుత్‌ను రద్దు చేసి రైతుల గొంతు కోసేలా ఉన్న ఈ వ్యవస్థకు 'రైతు ఉరి డిస్కం' అని పేరు పెట్టాలని ఎద్దేవా చేశారు. సాంకేతిక, ఆర్థిక, పాలనాపరమైన లోపాలున్న ఈ డిస్కంకు లైసెన్స్ ఇవ్వద్దని, సబ్సిడీ కనెక్షన్లను వేరు చేసి రద్దు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వారు విమర్శించారు. మరోవైపు కాంగ్రెస్ ప్రతినిధులు కోదండరెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. కొత్త డిస్కంతో రైతులకు మరింత మేలు జరుగుతుందని, లైసెన్స్ జారీచేయాలని ఈఆర్‌సీని కోరారు. గత భారాస ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, డిస్కంల ర్యాంకులు దారుణంగా పడిపోయాయని మండిపడ్డారు. 2014లో రూ.1,595 కోట్లుగా ఉన్న విద్యుత్ సంస్థల బకాయిలు 2023 నాటికి రూ.31,698 కోట్లకు పెరిగాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ రద్దు చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, నిజానికి స్మార్ట్ మీటర్ల వ్యవస్థకు పునాది వేసింది భారాస ప్రభుత్వమేనని, 2017లోనే కేంద్రంతో త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్నారని వారు ఆధారాలను ప్రస్తావించారు. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ప్రభుత్వం అన్నదాతలపై కుట్ర చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోని భారీ ప్రాజెక్టుల నుంచి ఎకరానికీ నేరుగా నీళ్లు రాకపోయినా, రైతులు బోర్ల ద్వారానే సాగు చేసుకున్నారని.. ఇప్పుడు తెస్తున్న కొత్త విధానం వల్ల 29 లక్షల బోర్ల మోటార్ల పరిస్థితి డోలాయమానంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిస్కంలకు వేల కోట్ల రూపాయల బకాయిలు పెట్టి ద్రోహం చేసింది ప్రభుత్వాలేనని విమర్శిస్తూ.. ఈ రైతు డిస్కం అంశంపై రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో ఈఆర్‌సీ బహిరంగ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ విచారణ సందర్భంగా రైతు డిస్కం ఏర్పాటు, దాని లక్ష్యాలపై విద్యుత్ సంస్థల సీఎండీ ముషారఫ్ ఫరూఖీ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. 202425 నాటికి తెలంగాణ డిస్కంల సంచిత నష్టాలు సుమారు రూ.69,741 కోట్లకు చేరాయని, ఇందులో కేవలం ప్రభుత్వ విభాగాల నుంచే రావలసిన బకాయిలు రూ.54,090 కోట్లు ఉన్నాయని వివరించారు. దేశంలోనే అత్యధిక సంచిత నష్టాలతో తమిళనాడు తర్వాత తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. పొరుగున ఉన్న కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల కంటే కూడా తెలంగాణ డిస్కంల ఆర్థిక పనితీరు ప్రస్తుతం బలహీనంగా మారిందని సీఎండీ స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణపై కేంద్రం వివక్ష

**-మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజం**
**-రాష్ట్రంలో వరి ఉత్పత్తి 28 శాతం పెరిగితే.. కేంద్రం సేకరణ లక్ష్యంలో 35 శాతం కోత విధింపు**
**-యాసంగి కొనుగోళ్లలో 60 శాతం వాటాతో దేశ ఆహారభద్రతకు తెలంగాణ వెన్నెముకగా నిలుస్తోందని వెల్లడి**
**-రాజకీయాలు ఆపి, రాష్ట్ర ధాన్యాన్ని కేంద్రం పూర్తిగా సేకరించేలా చూడాలని బీజేపీ నేతలకు సవాల్**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29 :**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై తీవ్ర వివక్ష చూపిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు దిల్లీ వెళ్లి పరిస్థితిని వివరించినప్పటికీ కేంద్ర వైఖరిలో మార్పు రాలేదన్నారు. సచివాలయంలో శుక్రవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్‌లతో కలిసి నిర్వహించిన సమావేశంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. తెలంగాణకు చెందిన బీజేపీ నేతలు కొనుగోలు కేంద్రాలు, కల్లాల చుట్టూ తిరుగుతూ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఇక్కడ సేకరిస్తున్న మొత్తం ధాన్యాన్ని కేంద్రం తీసుకునేలా దిల్లీలో ఒత్తిడి తేవాలని హితవు పలికారు. దేశ ఆహారభద్రతకు, ఆర్థికాభివృద్ధికి తెలంగాణ వెన్నెముకగా నిలుస్తోందని, ఈ ఏడాది 282.22 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా ఇప్పటికే 147 లక్షల టన్నులు కొనుగోలు చేశామని, దేశవ్యాప్తంగా యాసంగి కొనుగోళ్లలో తెలంగాణ వాటానే 60 శాతానికి చేరిందని మంత్రి వివరించారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి గతంలో కంటే 28 శాతం పెరిగినప్పటికీ, కేంద్రం మాత్రం తెలంగాణకు నిర్దేశించిన సేకరణ కోటాను భారీగా తగ్గించిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గతంలో యాసంగి సేకరణ లక్ష్యం 79 లక్షల టన్నులు ఉండగా, ఈసారి దాన్ని ఏకంగా 51.47 లక్షల టన్నులకు కుదిస్తూ 35 శాతం కోత విధించిందని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం పంజాబ్, హరియాణ వంటి రాష్ట్రాలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణను నిర్లక్ష్యం చేస్తోందని తప్పుబట్టారు. కేంద్రం సృష్టించిన ఈ సమస్యలను అడ్డం పెట్టుకుని, ఇక్కడ ప్రతిపక్షాలు రాజకీయ ప్రేరేపిత విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పంటల కొనుగోలు విషయంలో కేంద్రం రైతాంగాన్ని గోస పెడుతోందని, బీజేపీకి ఆ రైతుగోస తగులుతుందని విమర్శించారు. తెలంగాణలో పొలిటికల్ యాత్రలు ఆపి, దిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని ఒప్పించి ధాన్యం సేకరించేలా చేయాలని రాష్ట్ర బీజేపీ నేతలకు సూచించారు. పంటల కొనుగోళ్ల ద్వారా రైతుల ఖాతాల్లో రూ.లక్ష కోట్లు వేసిన ఘనత దేశంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదేనని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కొనని విధంగా తెలంగాణలో 14 లక్షల టన్నుల మొక్కజొన్నలు కొనుగోలు చేశామని, మరో 3 లక్షల టన్నుల వరకు కొంటామని స్పష్టం చేశారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదేనని, సరిపడా ఎరువులను తెప్పించకపోతే రాష్ట్రంలో బీజేపీ నాయకులను ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు.

# హామీల అమలు మరిచి ఉయ్యాలో..

**-బతుకమ్మ ఆడి నిరసన తెలిపిన ఉపాధి హామీ కూలీలు**

**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 29:**

అధికారంలోకి వచ్చి ఉయ్యాలో.. హామీల అమలు మరిచి ఉయ్యాలో... అంటూ ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో నిరసన రూపంగా మారిన బతుకమ్మను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యానికి నిరసన రూపంగా ఉపాధి హామీ కూలీలు మరోసారి మలుచుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజు పల్లిలో



ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని బతుకమ్మ ఆట పాట రూపంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం కొండం రాజుపల్లిలో పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలు విరామ సమయంలో బతుకమ్మ ఆడుతూ నిరసనను తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఉయ్యాల పాటలు పాడారు. మొక్క జొన్నలు, వడ్ల కొనుగోలులో అధికారుల వైఫల్యాన్ని, కొనుగోలు కేంద్రాల్లో పేరుకు పోయిన ధాన్యంతో రైతులు పడుతున్న కష్టాలను, మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకపోవడంతో నష్టాలను బతుకమ్మ పాటగా మార్చి పాడుతూ బతుకమ్మ ఆడారు. రైతు బందు వేయకపోవడం, ధాన్యానికి బోనస్ ఇవ్వక పోవడం, రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాకపోవడం వల్ల తాము పడుతున్న కష్టాలను ఉయ్యాల పాటలో ఏకరువు పెట్టారు. ఎన్నికలు ముందు అదిగిచ్చి బుదిగిచ్చి కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయించుకుందని ఉయ్యాలో పాటలో విమర్శించారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడం లేదని వాపోయారు. హామీలను నమ్మి ఓటేయడంతో ఎన్నడూ రాని కష్టాలు వచ్చాయని బతుకమ్మ రూపంలో తమ నిరసనను తెలియజేశారు.







# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు వేగవంతం

**- గోదాముల పరిశీలనలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**-అకాల వర్షా ల నేపథ్యంలో ప్రత్యామ్నాయ నిల్వలపై దృష్టి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం**

**దౌల్తాబాద్ మే 29(సిద్దిపేట టైమ్స్):**

రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని రైతు వేదిక వెనుక గల సీడబ్ల్యూసీ గోదాం, మీరుదొడ్డి మండలం అల్వాల్ గ్రామంలోని ఆధునిక మార్కెట్ కమిటీ గోదాంలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, కొనుగోళ్లు మరింత వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం శాయశక్తులా పనిచేస్తోందని తెలిపారు. మిల్లుల వద్ద స్థలాభావం కారణంగా ధాన్యం దిగుమతిలో ఆలస్యం జరుగుతోందని, దీనికి ప్రత్యామ్నాయంగా స్థానికంగా అందుబాటులో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని సీడబ్ల్యూసీ గోదాంలో ప్రస్తుతం నిల్వ ఉన్న శనగ ధాన్యాన్ని పక్కనే ఉన్న మక్కల గోదాంలోకి తరలించి, మొత్తం గోదాంను వరి నిల్వలకు అనుకూలంగా మార్చాలని డీఎం మార్కెటింగ్ నాగరాజును ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ గోదాంను పూర్తి స్థాయిలో రైతుల ధాన్యం నిల్వలకు ఉపయోగించేలా స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మన్, అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మీరుదొడ్డి మండలం అల్వాల్ గ్రామంలోని ఆధునిక గోదాంను పరిశీలించిన కలెక్టర్, గోదాం పైకప్పులో ఉన్న రేకుల షీటింగ్ గ్యాప్‌లను వెంటనే పూడ్చి గోదాంను వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దౌల్తాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర రావు,ఏపీఎం మహిపాల్,ఆర్ నాగరాజు, తాసిల్దార్ సిబ్బంది రాజేశ్వర్ తదితరులున్నారు

# నివాస ప్రాంతం పక్కనే పౌల్ట్రీ ఫార్మ్‌కు గ్రామస్తుల వ్యతిరేకత

**-చెరువు కలుషితమయ్యే ప్రమాదమంటూ ఆందోళన**

**- దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు**

**దౌల్తాబాద్ మే 29 (సిద్దిపేట టైమ్స్):**

దౌల్తాబాద్ గ్రామ శివారులో సంధ్య బ్రీడర్స్ పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు గ్రామ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. గ్రామంలోని జంగపల్లి వెళ్లే రహదారి మార్గంలో సర్వే నంబర్ 227లో ఉన్న 2 ఎకరాల 9½ గుంటల భూమిలో సంధ్య పౌల్ట్రీ ఫార్మ్ పేరుతో కొత్తగా కోళ్ల ఫార్మ్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం గ్రామస్తులు దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. గ్రామస్తుల వివరాల ప్రకారం ప్రతిపాదిత ఫార్‌మ్‌కు సమీపంలోనే చెరువులోకి వెళ్లే వాగు ఉండటంతో కోళ్ల ఫార్మ్ నుంచి వెలువడే వ్యర్థాలు, మురుగు నీరు, దుర్వాసనలు వాగు ద్వారా చెరువులోకి చేరే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీంతో చెరువు నీరు కలుషితమై గ్రామ ప్రజలు, పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా పౌల్ట్రీ ఫార్మ్ కారణంగా ఈగలు, దోమలు అధికంగా పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా నివాస ప్రాంతానికి సమీపంలో ఫార్మ్ ఏర్పాటు చేయడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశముందని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం మరియు గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సర్వే నంబర్ 227లో పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసేందుకు ఎలాంటి అనుమతులు



మంజూరు చేయవద్దని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. సంబంధిత స్థలాన్ని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నాగరాజు స్పందిస్తూ గ్రామస్తుల ఫిర్యాదును స్వీకరించినట్లు తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ఫర్టిలైజర్ పలు విత్తన దుకాణాలను పరిశీలించిన అధికారులు..

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 29**

నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం రెవెన్యూ ,పోలీస్, అగ్రికల్చర్ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్,ఎస్ఐ రాజేష్,లు మాట్లాడుతూ.. మెదక్ జిల్లా కలెక్టర్ ఆర్డిఓ ఆదేశాల మేరకు రెవిన్యూ పోలీస్ అగ్రికల్చర్ శాఖల ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీగా ఏర్పడి ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలలో పలు రికార్డులను పరిశీలించి విత్తనాలను తనిఖీ చేశామన్నారు. ఈ వర్షాకాలం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విత్తనాలను అందించాలన్నారు. అలాగే నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే పోలీస్ శాఖ లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అం



# గర్భిణీలకు 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగాహన - ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**దౌల్తాబాద్, మే 29 (సిద్దిపేట టైమ్స్):**

దౌల్తాబాద్ 4వ అంగన్వాడీ కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతూ గర్భధారణ ప్రారంభం నుంచి శిశువు రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి 1000 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఈ దశలో సరైన పోషకాహారం, సమయానికి వైద్య పరీక్షలు, టీకాల పంపిణీ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు.గర్భిణీలు తప్పనిసరిగా ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే చిన్నారుల్లో పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శిశు సంరక్షణలో తల్లి పాల ప్రాధాన్యతను కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డు సభ్యులు అల్వాల వంశీ, పాపగౌని ప్రవీణ్ గౌడ్, తల్లులు, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, గిరిజ, ప్రతిభ, రాధిక, సరోజతో పాటు అంగన్వాడీ ఆయాలు లక్ష్మి, భవాని పాల్గొన్నారు.







# వరి కొయ్యలు కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుంది

**- దొమ్మాట గ్రామంలో రైతులకు అవగాహన**

**దౌల్తాబాద్, మే 29 (సిద్దిపేట టైమ్స్):**

దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో వరి కొయ్యలు కాల్చడం వల్ల జరిగే అనర్థాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని వ్యవసాయ అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ఏఈఓ సంతోష్ కుమార్ మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చకుండా భూమిలో కలిపితే సహజ ఎరువులుగా ఉపయోగపడతాయని తెలిపారు. పంట అవశేషాలను యంత్రాల సహాయంతో భూమిలో కలపడం ద్వారా భూసారం పెరిగి పంట దిగుబడులు మెరుగుపడతాయని సూచించారు. రైతులు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.





## దేవర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో శుక్రవారం కరిసెల బీరప్ప స్వామి, ఎల్లమ్మ తల్లి బండారు మహోత్సవంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలైన అమ్మవార్లకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవర మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్ కు స్థానిక కురుమ యాదవులు ఘనంగా స్వాగతం పలికారు.శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్పతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి భాస్కర్ రెడ్డి పరామర్శ

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం పార్థిపూర్ లో శుక్రవారం సీనియర్ కార్యకర్త కుటుంబాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు భాస్కర్ రెడ్డి పరామర్శించారు. పార్థిపూర్ లో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త సోలార్ కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి మృతుడి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా జెడ్ చెరువు తండా రోడ్డు



**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 29 ***

నిజాంపేట మండలం జడ్ చెరువు తండాబచ్చురాజుపల్లి ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. పదేళ్ల క్రితం వేసిన ఈ రోడ్డుకు ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో కల్వర్టుల వద్ద పూర్తిగా కుంగిపోయింది. ఫలితంగా ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.



## మహిళా సమైక్య ఋణమేళా

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 29**

నిజాంపేట ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మండల సమైక్య ఆధ్వర్యంలో రుణమేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి, ఏపీఎం అశోక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం 7 మహిళా సంఘాలకు రూ.75 లక్షల రుణాల చెక్కులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి, సంక్షేమం కోసమే ఇలాంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు శ్వేత,రాజు, సీసీలు అమృత, వెంకటరాజ్యం, రవీందర్, ఆపరేటర్ స్వామి పాల్గొన్నారు.

https://siddipettimes.com
సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక
శనివారం, హైదరాబాద్
30-05-2026
http://siddipettimes.com





## ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

మాస్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మద్దూరు మండలం నరసాయ పల్లి గ్రామ షాలేము ప్రార్థన మందిరంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ, సంఘ సేవకుడు అందె విజయ్ కుమార్, చేర్యాల మండల బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి కోతి దాసు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని వర్గాల మహిళలు ఈ ఉచిత కుట్టుమిషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ కార్యదర్శి కిరణ్ ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ శామ్యూల్, బ్రదర్ కుమార్, జాన్ వెస్లీ, ప్రభాకర్, మోజస్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

చేర్యాల పట్టణంలో శుక్రవారం టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంఘం జిల్లా కార్యదర్శి కోమండ్ల రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం సీనియర్ నాయకులు గందె నరసింహులు, ఎక్కలదేవి సుధాకర్ లు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రాంరెడ్డి మాట్లాడుతూ 2023లో అమలు కావలసిన పిఆర్సి ఇంతవరకు అమలు కాలేదని వెంటనే పిఆర్సి ప్రకటించాలని కోరారు. అదేవిధంగా పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు డి. శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి చదరపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పరామర్శ

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలం లో కరివేనలో శుక్రవారం మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నారాయణ గౌడ్ సతీమణి కళావతమ్మ కుటుంబ సభ్యులను దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పరామర్శించారు. కళావతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ఆ గ్రామానికి వెళ్లి మృతురాలి పార్థీవ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## రైతులకు వ్యవసాయ అవగాహన

**దౌల్తాబాద్ మే 29 (సిద్దిపేట టైమ్స్):**

దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో రైతులకు వరి కొయ్యలు కాల్చడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వరి కొయ్యలు కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. రైతులు కొయ్యలను కాల్చకుండా సేంద్రియ ఎరువుల తయారీకి ఉపయోగించుకోవాలని సూచించారు.





## రమ సత్యనారాయణ స్వామి 22వ వార్షికోత్సవం



*

**దౌల్తాబాద్‌లో ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు**

**దౌల్తాబాద్, మే 29 (సిద్దిపేట టైమ్స్):**

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి 22వ వార్షికోత్సవం, అలాగే శ్రీకృష్ణ, దత్తాత్రేయ స్వామి, వార్షికోత్సవాన్ని ఈ నెల 30వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ నిర్వాహకుడు ఆది బాలకృష్ణ మాట్లాడుతూ గణపతి పూజ, పుణ్యాహవచనం, హోమం, అభిషేకం, కల్యాణ మహోత్సవం వంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన భక్తులను కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణంలో పాల్గొని దైవ కరుణాకటాక్షాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.





## సహజ ఎరువులతో భూసారం పెంపొందించాలి

**-జీలుగ, జనుము సబ్సిడీ విత్తనాల పంపిణీ**
**-రైతులకు ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య సూచన**

**దౌల్తాబాద్, మే 29 (సిద్దిపేట టైమ్స్):**

రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ ఎరువులను ఎక్కువగా ఉపయోగించాలని ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య సూచించారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో రైతులకు జీలుగ, జనుము సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ ఎరువుల వినియోగం వల్ల భూసారం దెబ్బతినకుండా కాపాడబడటంతో పాటు పంటల దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. రైతులు సరైన మోతాదులోనే ఎరువులను వినియోగించాలని సూచించారు. రసాయన ఎరువులను అధికంగా వాడటం వల్ల భూమి నాణ్యత తగ్గిపోవడంతో పాటు ఆశించిన స్థాయిలో దిగుబడులు రావని పేర్కొన్నారు.జీలుగ, జనుము విత్తనాలను పంటలు వేసే ముందు పొలాల్లో చల్లాలని, ఇవి భూమిని సహజసిద్ధంగా సారవంతం చేస్తాయని తెలిపారు. అనంతరం వేసే పంటలకు ఇవి సహజ ఎరువులుగా ఉపయోగపడి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు దోహదపడతాయని వివరించారు. రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. జనుము 40 కిలోల సంచికి సబ్సిడీ అనంతరం రైతులు రూ.3,110 చెల్లించాల్సి ఉంటుందని, జీలుగ 30 కిలోల సంచికి రైతు వాటా రూ.2,452. 50గా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, సర్పంచ్ మాసంపల్లి రాజు, కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి, మహేష్ యాదవ్, నర్సింగరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.







## తల్లి జ్ఞాపకార్థం ఉచిత అంబలి పంపిణీ

*** దౌల్తాబాద్‌లో సేవా కార్యక్రమం**

దౌల్తాబాద్, మే 29 (సిద్దిపేట టైమ్స్): దాత ఆర్థిక సహాయంతో తన తల్లి కీర్తిశేషులు సయ్యద్ మహిభుబి జ్ఞాపకార్థం ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాదంశెట్టి భద్రయ్య, దాత సయ్యద్ అసాద్ మాట్లాడుతూ తల్లి ప్రేమ, త్యాగం అమూల్యమని పేర్కొన్నారు. తల్లి మనకు జీవితాన్ని ఇచ్చి ప్రపంచాన్ని పరిచయం చేస్తుందని, ఆమె రుణం ఎన్ని జన్మలకైనా తీర్చలేనిదని వారు భావోద్వేగంగా తెలిపారు.



## మహిళల ఆర్థిక స్వలంబనతోనే సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుంది

**- మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు**

**సిద్దిపేట టైమ్స్ రామాయంపేట మే 29**

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, స్వశక్తితో ఎదిగినప్పుడే కుటుంబాలతో పాటు సమాజం కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందని రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు అన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో పట్టణ స్థాయి సమాఖ్య (TLF), ప్రాంతీయ స్థాయి సమాఖ్య (ALF) సంయుక్త ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ వారోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళలకు సమాజంలో ఎంతో గౌరవాన్ని, విలువను పెంచిందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. అలాగే గృహజ్యోతి పథకం ద్వారా అందిస్తున్న 200,ల ఉచిత యూనిట్ల విద్యుత్ సదుపాయం ప్రతి కుటుంబంలో ఆర్థిక భారాన్ని తగ్గించి, పొదుపుపై అవగాహన పెంచుతోందని వివరించారు. ఈ విధంగా ఆదా అయిన చిన్న మొత్తాలను మహిళలు పొదుపు చేసుకోవడం ద్వారా భవిష్యత్తుకు భరోసా లభిస్తుందన్నారు. ఒక ఇంట్లో ఆడబిడ్డ ఆర్థికంగా స్థిరపడితే ఆ కుటుంబం మొత్తం ఆనందంగా ఉంటుందని, ఆ దిశగా మహిళలు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా చివరి లబ్ధిదారుడికి కూడా పారదర్శకంగా అందుతోందని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అందులో భాగంగానే పట్టణంలోని 19 మహిళా సంఘాలకు రూ.2 కోట్ల 18 లక్షల భారీ బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోచమ్మల నవనీత, గణేష్‌లతో కలిసి స్థానిక వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ భారీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకుని, వ్యాపార ఉపాధి రంగాలలో రాణించి ఆర్థిక వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలపై మహిళలకు మరింత అవగాహన కల్పించేందుకు ఆర్పీల ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. తమకు తెలియని పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఈ సువర్ణ అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ ఆనందోత్సాహాల మధ్య జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ నాగరాజు, కౌన్సిలర్లు దేవుని రంజిత్, దాకి శ్యామల స్వామి, బైరం స్వప్న కుమార్, మద్దెల మాధవి రమేష్, సమాఖ్య ప్రతినిధులు, వివిధ సంఘాల మహిళలు, ఆర్పీలు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









## 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం

**- మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, చెక్కుల పంపిణీ**

**దౌల్తాబాద్, మే 29 (సిద్దిపేట టైమ్స్):**

99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలో ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీతో పాటు ఎఫ్ పీ జి సంఘాలు, పి ఎం ఎఫ్ ఎం ఈ యూనిట్లకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి పాల్గొన్నారు. అలాగే డీపీఎం వాసుదేవ్, తహసీల్దార్ చంద్రశేఖర రావు హాజరయ్యారు.సమావేశంలో కిశోర బాలికలకు సైకిల్ వినియోగంపై అవగాహన కల్పించారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం మహిపాల్, సీసీలు, ఎంఎస్ఓబీలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**- శోకసంతప్తులను పరామర్శించిన గ్రామ పెద్దలు**

**దౌల్తాబాద్, మే 29 (సిద్దిపేట టైమ్స్):**

మండల పరిధిలోని ముబారస్పూర్ గ్రామానికి చెందిన నీరుడు ఆంజనేయులు, అలాగే తడకపల్లి గ్రామానికి చెందిన నరసవ్వ మృతిచెందిన విషయం తెలుసుకున్న అనంతరం సంబంధిత కుటుంబాలకు





గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కొంగరి నరసింహులు కుటుంబాల పరిస్థితిని తెలుసుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారికి సహాయం అందించారు.తడకపల్లి గ్రామానికి చెందిన మల్లయ్యకు తన భార్య మృతిచెందినందున రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే నీరుడు ఆంజనేయులు మృతితో ఆయన భార్యకు రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కానుగుల విజయ స్వామితో పాటు పంజా రవీందర్, ప్రభాకర్, అశోక్, పంచ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఇది గాని యాదగిరి, బోట్క లక్ష్మణ్, సాకలి నాగరాజు, దారా స్వామి, నీరు రాములు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ :-**

మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు చోరువతో నలుగురు బాధితులు కమ్మరి వికాస్ చారి 57 వేలు,శివగోని నవీన్ గౌడ్ 24వేలు,మన్నె మహేందర్. 18వేలు,వర్గంటి బాలరాజ్. 7,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను బీజేపీ రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ తో కలిసి శుక్రవారం అందచేశారు.ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షుడు చాపల విజయ్ ముదిరాజ్,మన్నె ప్రశాంత్, వేణు గౌడ్, సతీష్, బన్నీ, కన్నయ్య, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శిశువుల ఆరోగ్యానికి తల్లి పాలే శ్రేయస్కరం...



**- మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి**

**సిద్దిపేట టైమ్స్, దుబ్బాక, మే 29**

అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఆరు నెలలు నిండిన చిన్నారులకు తల్లి పాలే శ్రేయస్కరం అని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి అన్నారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రం 13 వ వార్డు లోని అంగన్వాడీ కేంద్రం 2 లో 1000 రోజుల ప్రాముఖ్యత పట్ల గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, శిరీష, పలువురు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభిన్నతే ప్రభుత్వ లక్ష్యం.. ఏపీఎం రామకృష్ణ

**సిద్దిపేట టైమ్స్, దుబ్బాక, మే 29**

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సెర్ప్ ఏపీఎం రామకృష్ణ అన్నారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దుబ్బాక మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయం (సెర్ప్) లో 'మహిళా వారోత్సవాల'ను ఘనంగా జరుపుకున్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు మార్కెటింగ్ కమిషన్ రూ.12,26,500, బ్యాంకు రుణాలకు సంబంధించిన రూ.4,20,00,000 ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు , పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్ల స్థాపనకు అనేక రకాల ప్రోత్సాహకాల్ని అందిస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య సంఘాల సభ్యులు,సీసీలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందుప్రియల్ సెక్టార్‌లో 'అమ్మ మాట – అంగన్‌వాడీ బాట' నిర్వహణ





**దౌల్తాబాద్, మే 29 (వుదయం):**

ఇందుప్రియల్ సెక్టార్‌లో మహిళా వారోత్సవాల వేడుకల్లో భాగంగా 30.05.2026న ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్-"అమ్మ మాట అంగన్‌వాడీ బాట" కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒకటవ తరగతిలో చేరబోతున్న ప్రీస్కూల్ పిల్లలకు విద్యారంభ సర్టిఫికెట్లు అందజేయనున్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు స్కూల్ యూనిఫార్మ్స్ గ్రామ సర్పంచ్‌ల ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమానికి అందరూ సహకరించి విజయవంతం చేయాలని వారు కోరారు.



## రాంపూర్ పాఠశాలకు ప్రీ ప్రైమరీ తరగతులు

**సిద్దిపేట టైమ్స్ రామాయంపేట మే 29**



నిజాంపేట మండలం రాంపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు ప్రీ ప్రైమరీ తరగతులు మంజూరైనట్లు సర్పంచ్ పోన్నబోయిన ప్రవీణ్ తెలిపారు. చిన్నారుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. గ్రామంలోని పిల్లలు ఇకపై గ్రామంలోని నాణ్యమైన ప్రాథమిక విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని ఆయా మండలాలలో శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 9:30 గంటలకు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని క్యూఆర్ గార్డెన్ లో మహిళా వారోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొంటారు. అలాగే మధ్యాహ్నం 2 గంటలకు దేవరకద్ర మండలం అడవి అజిలాపురం స్టేజి వద్ద రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లతో కలిసి అడవి అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేయనున్నారు. కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

## బాలుడు అదృశ్యం కేసు నమోదు

**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ :-**



మనోహరాబాద్ మండలం పరికిబండ గ్రామంలో దుర్గా కుమార్ (9)అనే బాలుడు కనిపించకుండా పోయాడు. ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన భజరంగ్ రాదా కుమారి దంపతులు ఉపాధి నిమిత్తం పరికిబండలో నివాసం ఉంటున్నారు. ఈ నేల 25 వ తేదీన తల్లిదండ్రులు మందలించారాని బాలుడు ఇంటినుండి వెళ్ళిపోయాడు. సాయంత్రం తల్లిదండ్రులు పని నుండి వచ్చి చూడగా కొడుకు కనిపించకపోవడం తో ఆందోళన చెందిన తల్లిదండ్రులు గ్రామస్తుల సహాయం తో బాలుడి ఆచూకీ కోసం వెతికినా లభ్యం కాకపోవడం తో శుక్రవారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో తండ్రి పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29**

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం నాడు కలెక్టరేట్లోని తన కార్యాలయంలో జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను కలెక్టర్ ప్రతిమాసింగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు. పారదర్శక జర్నలిజంతో జిల్లా అభివృద్ధికి జర్నలిస్టులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, బాబురావు, జర్నలిస్టు నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు



## వరి కొయ్యలు కాల్చొద్దు – రైతులకు అవగాహన

**దౌల్తాబాద్, మే 29( సిద్దిపేట టైమ్స్) :**

దౌల్తాబాద్ మండల పరిధిలోని అహ్మద్‌నగర్ గ్రామ పంచాయతీలో రైతులకు వరి కొయ్యలు కాల్చడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. అలాగే గాలిలో కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు.వరి కొయ్యలను కాల్చకుండా పశువుల మేతగా, సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. అలాగే వ్యవసాయ భూముల్లో కొయ్యలను కలిపి భూమి సారాన్ని పెంచుకునే విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ అలీ, ఏఈఓ శిరీష, గ్రామ కార్యదర్శి వినోద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## 2BHK కాలనీలో వీధిలైట్ల ప్రారంభం

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 29 ***

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి (వెంకటేశ్వర కాలనీ) నుండి 2BHK డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వరకు కొత్తగా ఏర్పాటు చేసిన 40 విద్యుత్ స్ట్రీట్ లైట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రంజిత్, నాగరాజు,ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు శ్యామల స్వామి, సప్న స్వామి, యాదగిరి, గణేష్, సత్యం, పరశురాములు,కమిటీ సభ్యులు, కాంగ్రెస్ యూత్ నేతలు పాల్గొన్నారు.




## జూన్ 5న ఇందిరాపార్క్ మహాధర్నాను విజయవంతం చేయండి

**-టీజీఎస్ఈసీ సిద్దిపేట జిల్లా శాఖ పిలుపు**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 29:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జూన్ 5న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ర్యాలీ, మహాధర్నా నిర్వ హిస్తున్నట్లు తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు లింగారెడ్డి ప్రకటించారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో విద్యా పరిరక్షణ కమిటి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సుంచు నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవుల పల్లి కిష్టయ్య లతో ధర్నా పోస్టర్లు, కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యా పరిరక్షణ కమిటి నాయకులు గాడిపల్లి తిరుపతి రెడ్డి, విజయేందర్ రెడ్డి, కిష్టయ్య, తిరుపతి రెడ్డి, కనకయ్య, శ్రీకాంత్ తదితరులులు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల విద్యారంగం సంక్షోభంలోకి వెళుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు . జాతీయ విద్యా విధానం 2 020 రాష్ట్రంలో అమలు చేయవద్దని కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల స్థాపనను నిలిపి వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ బాధ్యులు తిరుపతి, శ్రీనివాస్, కనకయ్య ,శ్రీనివాస్, డీటీఎఫ్ బాధ్యులు రాజిరెడ్డి, చంద్రబాను, ప్రభాకర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, మల్లయ్య సత్యనారాయణ, సత్తయ్య, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## అజిలాపురం ఎత్తిపోతలకు శ్రీకారం

**-హాజరుకానున్న మంత్రులు**
**-ఫలించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి**
**-హర్షం వ్యక్త పరుస్తున్న రైతులు**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం మరో ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుడుతుంది. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం అడవి అజిలాపురం లిఫ్ట్ ను ప్రభుత్వం మంజూరు చేసింది. అంతేకాకుండా నిధులను కూడా మంజూరు చేసింది. దీంతో అట్టి పనులను శనివారం సాయంత్రం మూడు గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ ఆధ్వర్యంలో జరుగు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలు హాజరవుతున్నారు. దాదాపు రూ. 32.5 కోట్ల అంచనా వ్యయంతో ఈ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుడుతున్నారు. దీంతో ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి ఫలించినట్లు అయింది. దేవరకద్ర మండలంలో ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా కొన్ని వేల ఎకరాలకు సాగునీరు అంది అవకాశం ఉంది. ఎమ్మెల్యే జిఎంఆర్ కృషిని అభినందిస్తున్నారు.




## ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభం

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

మాస్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మద్దూరు మండలం నరసాయపల్లి గ్రామ షాలేము ప్రార్థన మందిరంలో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ, సంఘ సేవకుడు అందె విజయ్ కుమార్, చేర్యాల మండల బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి కోతి దాసు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని వర్గాల మహిళలు ఈ ఉచిత కుట్టుమిషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ కార్యదర్శి కిరణ్ ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ శామ్యూల్,బ్రదర్ కుమార్, జాన్ వెస్లీ, ప్రభాకర్, మోజస్ గ్రామస్తులు పాల్గొన్నారు.





# పాపన్నపేట మండలంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా 104 మంది లబ్ధిదారులకు రూ. 1.04 కోట్లు అందజేత**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29**

పాపన్నపేట మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల* కింద మొత్తం *104 చెక్కులను మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ గ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం రూ. 1,04,12,064/ [ఒక కోటి నాలుగు లక్షల పన్నెండు వేల అరవై నాలుగు రూపాయలు] విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించి, వారి జీవితాల్లో కొత్త వెలుగు నింపే లక్ష్యంతో ఈ పథకాలు ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధి చేకూరేలా చూస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఇమాన్యుయల్ మినిస్ట్రీస్ ప్రోగ్రాంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారు

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29**

మెదక్‌లోని సీఎస్ఐ (CSI) చర్చ్ గ్రౌండ్, మిషన్ కాంపౌండ్‌లో జరిగిన *ఇమాన్యుయల్ మినిస్ట్రీస్ ప్రోగ్రాం*లో మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వాసులను ఎమ్మెల్యే గారు అభినందించారు. మత సామరస్యం, సామాజిక సేవ, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు, పాస్టర్లు, విశ్వాసులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మున్నూరుకాపు సంఘాల బలోపేతమే ధ్యేయం

**- జిల్లాఇన్చార్జ్ దేమె యాదగిరి పటేల్**

**సిద్దిపేట టైమ్స్ రామాయంపేట మే 29 ***

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు ఆదేశాల మేరకు కామారెడ్డిలో జిల్లా మున్నూరుకాపు సంఘం ప్రతినిధుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్, రామాయంపేట మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు మామిళ్ల అంజయ్య, రాష్ట్ర సెక్రటరీ నీలం నర్సింలు ఆధ్వర్యంలో జరిగిన ఈ మీటింగ్‌లో సంఘాల బలోపేతం, నూతన కమిటీల నియామకాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ యాదగిరి మాట్లాడుతూ... జిల్లాలోని మున్నూరుకాపు సంఘాలను మరింత బలోపేతం చేయాలని, జుక్కల్ నియోజకవర్గంతో పాటు నూతన మండల, యూత్, మహిళా కమిటీలను త్వరలోనే నియమించనున్నట్లు తెలిపారు. అలాగే కుల కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ఐసి భాస్కర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు అనుమాల రామ్ కుమార్, ఆర్మీ రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రాజలింగం తదితరులు పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసినందుకు దేమె యాదగిరికి, కుల బాంధవులకు నీలం నర్సింలు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.



# పంటల వైవిధ్యీకరణే భవిష్యత్‌కు రక్షణ

**- సూపర్ ఎల్‌నినో ప్రభావాలకు ముందస్తు కార్యాచరణ అవసరం**
**- రైతులే మార్పుకు టార్చ్ బేరర్లు కావాలి : డా. దండా రాజిరెడ్డి**

**సిద్దిపేట టైమ్స్ ములుగు మే 29 :**

రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణ అత్యంత అవసరమని, భవిష్యత్తులో సంభవించే సూపర్ ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు (కాంటింజెన్సీ క్రాప్ ప్లాన్స్) సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. దండా రాజిరెడ్డి అన్నారు. రైతులే ఈ మార్పుకు టార్చ్ బేరర్లుగా ముందుండి నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం (SKLTGHU) ఆధ్వర్యంలో ములుగు, సిద్దిపేటలోని విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలో జోనల్ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ అడ్వైజరీ కమిటీ (ZREAC) సమావేశం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి డా. దండా రాజిరెడ్డి అధ్యక్షత వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ సమగ్ర పోషక నిర్వహణ (INM), సమగ్ర పురుగు నియంత్రణ (IPM) పద్ధతులను రైతులకు విస్తృతంగా చేరవేయాలని విస్తరణ నిపుణులకు సూచించారు. జీవ నియంత్రణ (బయోలాజికల్ కంట్రోల్) పద్ధతులు ప్రస్తుత పరిస్థితుల్లో కీలకమని పేర్కొన్నారు. అధిక ఎరువుల వినియోగం వల్ల నేల కాలుష్యం పెరిగి మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. రైతులకు అవగాహన కల్పించే విస్తరణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ప్రతి 50 కిలోమీటర్ల పరిధిలో ఒక వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసే విధంగా ప్రామాణిక విధానాలు (SOPs) అమలు చేయాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాలను తగ్గించే సాంకేతిక పరిజ్ఞానాలపై శాస్త్రవేత్తలు దృష్టి సారించాలని కోరారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అగ్రి హార్టీ సొసైటీ కార్యదర్శి, ఐసీఏఆర్ పాలక మండలి సభ్యులు కె. వీరభద్రరావు మాట్లాడుతూ తెలంగాణలో పాడైపోయిన పాలీహౌస్‌ల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు సంతృప్తే ప్రభుత్వ, విశ్వవిద్యాలయాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యాన పంటల అభివృద్ధికి NHB, NABARD, CSR నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.కాలిఫోర్నియా తరహా వాతావరణ పరిస్థితులు తెలంగాణలో కూడా ఉండటంతో రాష్ట్రంలో పలు ఉద్యాన పంటలకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. బాలానగర్ సీతాఫలం, ద్రాక్ష తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెచ్చే పండ్లుగా అభివర్ణించారు. నేల ఆరోగ్య పరిరక్షణకు బోన్ మీల్, బ్లడ్ మీల్ వంటి సేంద్రీయ పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు.కోతుల



సమస్య రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, దీనిపై శాస్త్రీయ పరిష్కారాలు అవసరమన్నారు. తెలంగాణలో విస్తృతంగా చెట్ల నాటకం చేపట్టాలని, 500 మంది రైతులతో కలిసి 1000 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.NRS పోర్టల్ ద్వారా ఒక మీటర్ రిజల్యూషన్‌తో పంటలు, పురుగుల పరిస్థితిని గుర్తించే సాంకేతికత రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సి సి ఎం బి, ఎన్ ఐ ఎన్ వంటి జాతీయ స్థాయి సంస్థలతో సమన్వయం చేసుకొని పరిశోధనలు చేపట్టాలని సూచించారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగుకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఆకుల విశ్లేషణకు అటామిక్ అబ్సార్ప్షన్ ఫోటోమీటర్ ద్వారా 15 నుంచి 30 నిమిషాల్లో ఫలితాలు పొందవచ్చని వివరించారు. కిసాన్ కార్డుల వినియోగం రైతులకు ఎంతో ప్రయోజనకరమని, ఉద్యాన పంటల సాగుకు రుణాల మంజూరులో నాబార్డ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పరిశోధనా కేంద్రాల ప్రచురణలను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం సాంకేతిక సమావేశాలు ప్రారంభమయ్యాయి.ఈ సమావేశంలో ఉద్యాన శాఖ సంయుక్త ఉద్యాన సంచాలకులు సంగీత లక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖాధికారులు, ఉద్యాన అధికారులు, విశ్వవిద్యాలయ అధికారులు రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. భగవాన్, యూనివర్సిటీ కన్సల్టెంట్ డాక్టర్ కె. వీరాంజనేయులు, డాక్టర్ జి.పి. సునందిని, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ సురేష్ కుమార్, పరిశోధన సంచాలకులు డాక్టర్ డి. లక్ష్మీనారాయణ, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం. రాజశేఖర్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, టెక్నికల్ సెక్రటరీ డాక్టర్ పిడిగం సైదయ్య, ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ డి. విజయ, టి జి ఐ హెచ్ ఎస్ సిబ్బంది, జోనల్ హెడ్‌లు, స్టేషన్ హెడ్‌లు, శాస్త్రవేత్తలు, రైతులు వంటిమామిడి మార్కెట్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు









# మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29**

*మెదక్ మున్సిపాలిటీ పరిధిలో స్వయం సహాయక సంఘాలకు రూ. 400.30 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్య ప్రణాళికలో భాగంగా, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (MEPMA) ఆధ్వర్యంలో మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు రూ. 400.30 లక్షల [నాలుగు కోట్ల ముప్పై లక్షల రూపాయలు] విలువైన బ్యాంకు లింకేజీ రుణాల చెక్కు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మెదక్ శాసనసభ్యులు *గౌరవ డా. మైనంపల్లి రోహిత్ * నిర్వహించారు.ఈ కార్యక్రమం మెదక్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, టౌన్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మెప్మా అధికారులు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత అందిస్తుందని, ఈ రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతమై స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



# సిద్దిపేట మలబార్ గోల్డ్ లో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో ప్రారంభం..

**- ఈ ఆర్టిస్ట్రీ జువెలరీ షో జూన్ 01వరకు అందుబాటులో..**

**- సిద్దిపేట ప్రజలు సద్వినియోగం చేసుకోండి..**

**- జడ్పీ చైర్మన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు..**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 29**

సిద్దిపేట పట్టణంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లో శుక్రవారం ఘనంగాఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో ను జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు, డాక్టర్ చందన రెడ్డి, జూనియర్ ఆర్టిస్ట్ బేబీ లౌక్య,మేనేజర్ శారిక్ షరాఫ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిస్ట్రీ షో అనేది విశిష్టమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన అని తెలిపారు. ఇందులో బంగారు, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నామని చెప్పారు. అద్వితీయమైన కళానైపుణ్యంతో రూపొందించిన ప్రతి ఆభరణం వినియోగదారులను ఆకట్టుకునేలా ఉంటుందని పేర్కొన్నారు.ఈ ప్రదర్శనలో మైన్ ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహ వేడుకల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఏరా అన్‌కట్ వజ్రాల శ్రేణి, ప్రెష్యా జాతి రత్నాభరణాలు, ఎథిక్స్ హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు, జోల్ తేలికపాటి ఆధునిక డిజైన్లు, డివైన్ భారతీయ సాంప్రదాయ ఆభరణాలు, చిన్నారుల కోసం స్టార్లెట్ కలెక్షన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. ఈ ఆర్టిస్ట్రీ జువెలరీ షో జూన్ 1 వరకు కొనసాగుతుందని, ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ మేనేజర్లు స్వామి, వాజిద్, భాస్కర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.






# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**

**- ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను ఏర్పాటు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29**

శుక్రవారం కలెక్టరేట్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో భాగంగా.. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియమాలు)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ ఏ ఓ యూనస్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన పాలిటెక్నిక్ ప్రవేశాల న్సెలింగ్

**సిద్దిపేట టైమ్స్,నంగునూరు, మే 29:**

పాలీసెట్ 2026 ప్రవేశాల కౌన్సెలింగ్ శనివారం ప్రారంభమైంది. రాజగోపాల పేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో పాలిసెట్ అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన ప్రారంభం అయ్యింది. ఎస్సెస్సీ, పాలీసెట్ 2026లో ఉత్తీర్ణులై ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థుల ధ్రువ పత్రాలను పరిశీలించి లాగిన్ ఐడీ కేటాయించారు. పాలీసెట్ 2026ను ఈ నెల 13వ తేదిన నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారికి ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కోసం శనివారం ప్రారంభం అయిన కౌన్సిలింగ్ జూన్ 1 వ తేదీ వరకు జరుగుతుందని రాజగోపాల పేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు, పాలిసెట్ కౌన్సిలింగ్ సమన్వయకర్త అలుగోజు గోవర్ధన్ తెలిపారు. స్లాట్ విధానంలో నిర్వహించే ఈ కౌన్సెలింగ్ లో విద్యార్థులకు సంబంధించిన వివిధ రకాల ధ్రువపత్రాల పరిశీలన చేస్తారని తెలిపారు. అనంతరం వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలు ఇస్తారని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనలో 192 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.సిద్ధిపేట జిల్లాలో రాజగోపాలపేట పాలిటెక్నిక్ తో పాటు, చిన్నకోడూరు మండలంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, హుస్నాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, చేర్యాల లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, గజ్వేల్ లోని ప్రభుత్వ ఆదర్శ పాలిటెక్నిక్ లలో హెల్ప్ లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ ఆధ్వర్యంలో బి.అభినవ్ పర్యవేక్షణలో జరిగింది. వై.రాజు, వి.రామకృష్ణ, సయ్యద్ షహబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజమౌళి, విజయకుమార్, శ్రీనివాస్, జ్యోతి, మధుబాబు, దీపిక, వేణుమాధవ్ తదితరులు విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు.



# గ్రామ గ్రామాన టీఆర్ఎస్ జెండా

**- సిద్దిపేటలో జెండా పండుగకు కల్వకుంట్ల కవిత**

**- తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకుల వెల్లడి**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 29:**

రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వాదాన్ని వదిలి ఫక్తు రాజకీయపార్టీగా మారడం వల్లే తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆవిర్భవించిందని టీఆర్ఎస్ రాష్ట్ర పరిశీలకులు లోక రవిచంద్ర అన్నారు. తన పార్టీ పేరులోని "తెలంగాణ" పదాన్ని తొలగించడం వల్ల తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడేందుకే కల్వకుంట్ల కవిత ఇంటిపార్టీని ఏర్పాటు చేశారని స్పష్టం చేశారు. పార్టీ జెండా పండుగ సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జ్ కొట్టాల యాదగిరి, సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జీలు మల్లారెడ్డి, గ్యాదరి గిరి, నియోజకవర్గ పరిశీలకులు కంచర్ల శివారెడ్డితో కలిసి సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కొత్త రాజకీయ ఒరవడి తీసుకురావాలనే లక్ష్యంతో కవిత ఈ పార్టీని స్థాపించారని రవిచంద్ర పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావానికి వేల మంది ప్రజలు ఆశీర్వదించారని తెలిపారు. మే 20 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జెండా పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జూన్ మొదటి వారంలో సిద్దిపేటలో భారీ స్థాయిలో టీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ కూడా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వలసవాదుల ప్రయోజనాల కోసం పాలన సాగిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారులందరినీ ఏకం చేసే దిశగా టీఆర్ఎస్ పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు. జూన్ మొదటి వారంలో జరిగే జండా పండుగ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

**నియోజకవర్గ సమీక్ష**

తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ నిర్వహణపై ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించారు. సిద్ధిపేట నియోజకవర్గంలో జూన్ 20 లోగా గ్రామగ్రామాన టీఆర్ఎస్ జెండాలు ఎగరేయడానికి తీసుకోవలసిన చర్యలపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జూన్ మొదటి వారంలో సిద్దిపేట పట్టణంలో పార్టీ జెండా ఆవిష్కరణకు అధినేత్రి హాజరయ్యే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గౌస్ మోయినొద్దిన్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.







# టీఆర్ఎస్ జెండా పండుగకు అనుమతులు..

**భవానీ వేముల ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, మే 29:**

కాప్రా మున్సిపల్ కమిషనర్ జోనల్ అధికారుల నుండి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా పండుగ సందర్భంగా జెండా గద్దెల నిర్మాణానికి అనుమతులు పొందినట్లు రాష్ట్ర నాయకురాలు భవానీ వేముల తెలిపారు. అలాగే ఉప్పల్ & కాప్రా జోన్ ఏసీపీ వెంకట్ రెడ్డిని కలిసి కార్యక్రమానికి సంబంధించిన అనుమతులు తీసుకున్నారు.కాప్రా జోన్‌లోని నాచారం, హెచ్‌బీ కాలనీ, కాప్రా, ఈసీఐఎల్ ఎక్స్ రోడ్స్, ఏఎస్ రావ్ నగర్, మల్లాపూర్, కుషాయిగూడ, చెర్లపల్లి ప్రాంతాలతో పాటు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో అనుమతి విభాగం ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలకు సంబంధించిన అనుమతులు ఈ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రజల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వరికుప్పల సుధాకర్, యాదవరపు రమాదేవి, రూపాని లోకనాథం, బాలరాజ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు



**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 29**

రామయంపేట మున్సిపాలిటీలోని 6 వార్డ్ లో మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గాయంతి యాదవ సంఘం వద్ద శుక్రవారం నాడు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ ఆదేశాల మేరకు నూతనంగా బోరు బావి త్రవ్వించారు. ఈ కార్యక్రమాన్ని 6 వార్డ్ కౌన్సిలర్ పుట్టి సందీప్ కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి బోరుబావి తవ్వకాన్ని ప్రారంభించారు. బోరుబావి నుండి పుష్కలంగా నీరు రావడంతో బస్తీ ప్రజలు పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే బోరుబావికి నూతన మోటార్ ను బిగించి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని ఆరవ వార్డు కౌన్సిలర్ పుట్టి సందీప్ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ పోచమ్మ నవనీత గణేష్ లకు 6వ వార్డు ప్రజలు యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డు కౌన్సిలర్ పుట్టి సందీప్ కాంగ్రెస్ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు




# జూన్ 5న ఇందిరాపార్క్ మహాధర్నాను విజయవంతం చేయండి

**-టీజీఎస్ఈసీ సిద్దిపేట జిల్లా శాఖ పిలుపు**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 29:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జూన్ 5న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ర్యాలీ, మహాధర్నా నిర్వ హిస్తున్నట్లు తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు లింగారెడ్డి ప్రకటించారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో విద్యా పరిరక్షణ కమిటి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సుంచు నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కిష్టయ్య లతో ధర్నా పోస్టర్లు, కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యా పరిరక్షణ కమిటి నాయకులు గాడిపల్లి తిరుపతి రెడ్డి, విజయేందర్ రెడ్డి, కిష్టయ్య, తిరుపతి రెడ్డి, కనకయ్య, శ్రీకాంత్ తదితరులులు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల విద్యారంగం సంక్షోభంలోకి వెళుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానం 2020 రాష్ట్రంలో అమలు చేయవద్దని కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల స్థాపనను నిలిపి వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ బాధ్యులు తిరుపతి, శ్రీనివాస్, కనకయ్య ,శ్రీనివాస్, డీటీఎఫ్ బాధ్యులు రాజిరెడ్డి, చంద్రబాను, ప్రభాకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మల్లయ్య సత్యనారాయణ, సత్తయ్య, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

https://siddipettimes.com
సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక
శనివారం, హైదరాబాద్
30-05-2026
http://siddipettimes.com
GENERAL



# ప్రభుత్వ బడిలో చేర్పించండి

- పిల్లల శారీరక, మానసిక వికాసానికి పునాది
- డబ్బులు అదా చేసుకోండి
- మగ్దుంపూర్ లో బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు

సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 29

ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి వారి శారీరక, మానసిక వికాసానికి పునాది వేసుకోవాలని మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ తల్లిదండ్రులకు పిలుపు ఇచ్చారు నంగునూరు మండలం మగ్దుంపూర్ లో శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు బడి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుందని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల పునాది ఏర్పడుతుందని తెలిపారు. జీవన నైపుణ్యాలను నేర్చుకోవడంతో పాటు, పిల్లల్లో మానసిక, శారీరక వికాసం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి అనుగుణంగా విద్యా బోధన చేస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించడం వల్ల వేల రూపాయలు అదా అవుతాయన్నారు. యూనిఫాం, పుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా ఇవ్వడమే కాక అల్పాహారం, మధ్యాహ్న భోజనం, వాణి మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్లూరి నర్సింలు, టి.విజయలక్ష్మి, లీల, కృష్ణవేణి పాల్గొన్నారు.






# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ

- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు

సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29

తెలంగాణ విశిష్ట సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ఉత్సవాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి ఇల్లూ ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుంది.చిన్న శంకరంపేట్ మండలం, మాదాపూర్ గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో మెదక్ శాసన సభ్యులు డా. మైనంపల్లి రోహిత్ పాల్గొన్నారు. గ్రామంలోని పెద్దమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఉత్సాహంగా *పోతరాజుల నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్, మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకోవడం హర్షణీయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.



# ఘనంగా వాసవి మాత పల్లకి సేవ

-అలంకరణలో దర్శనం ఇచ్చిన అమ్మవారు

సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే దేవస్థానం ప్రధాన అర్చకుడు హరిశంకర శర్మ ఆధ్వర్యంలో ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవాలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు, భక్తుల హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. నీతో వాసవి మాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కల్వ కన్నయ్య శెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి, జిల్లా మాజీ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్య, దోమ హరికాంత్ లతోపాటు స్థానిక ఆర్యవైశ్యులు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా 'గంప శ్రీనివాస్' నియామకం

- నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ
- సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య నాయకుల హర్షం

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 29

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సిద్దిపేట జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకులు శ్రీ గంప శ్రీనివాస్ నియామకమయ్యారు. శుక్రవారం హైదరాబాద్ చింతల్ బస్తీలోని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో.. మహాసభ రాష్ట్ర అధ్యక్షులు *శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ* గారు గంప శ్రీనివాస్ గారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, జిల్లా మాజీ అధ్యక్షులు అయిత రత్నాకర్, మంచాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, జిల్లా కోశాధికారి డా. మంకాల నవీన్ కుమార్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్యుల సేవలో ఎల్లప్పుడూ ముందుంటారు: అమరవాది లక్ష్మీనారాయణ* ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ... గంప శ్రీనివాస్ గారు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధికి, సమాజానికి అందిస్తున్న విశేష సేవలను కొనియాడారు. వైశ్యుల సంక్షేమం కోసం ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని, ఆయన సేవలను గుర్తించే ఈ బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినట్లు తెలిపారు. రాజకీయంగా, ఆర్థికంగా వైశ్యుల ఎదుగుదలకు కృషి చేస్తా: గంప శ్రీనివాస్ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గారికి గంప శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నిరుపేద ఆర్యవైశ్య విద్యార్థుల ఉన్నత చదువులకు, స్వయం ఉపాధికి ఆర్థిక సహకారం అందించడానికి నా వంతు కృషి చేస్తాను. వైశ్యులు రాజకీయంగా ఎదగడం ఎంతో అవసరం. ఆయా పార్టీల ద్వారా రాజకీయాల్లో పోటీ చేయడానికి ముందుకు వచ్చే వైశ్య నాయకులకు, వారి స్థాయికి తగ్గట్టు టికెట్లు ఇప్పించేలా రాష్ట్ర నాయకత్వంతో కలిసి ఒత్తిడి తెస్తాం. బహుముఖ సేవకుడు ..గంప శ్రీనివాస్: ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన గంప శ్రీనివాస్ గారు సమాజంలో వివిధ హోదాల్లో సేవలు అందిస్తున్నారు: * వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు * వైశ్య సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు * డిస్ట్రిక్ట్ లేయర్ పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి * యాదగిరిగుట్ట ఆర్యవైశ్య సత్రం సహాయ కార్యదర్శి * కొమురవెల్లి ఆర్యవైశ్య సత్రం ముఖ్య సలహాదారులు * సిద్దిపేట పాత వెంకటేశ్వర స్వామి దేవాలయం, బంగారు మైసమ్మ దేవాలయాల గౌరవ అధ్యక్షులు ### *జిల్లా నాయకుల హర్షాతిరేకాలు:* గంప శ్రీనివాస్ గారి నియామకం పట్ల సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, కోశాధికారి డా. మంకాల నవీన్ కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు యాసాల వెంకట్ లింగం, జిల్లా మహాసభ తక్షణ మాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, రాష్ట్ర మహిళా విభాగం నాయకురాళ్లు మంకాల నాగరాణి, మాడిశెట్టి హేమలత, తడక లింగమూర్తి, మంచాల శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షులు మంకాల నగేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు పబ్బ మాధవి, వాసవి సేవాదళ్ అధ్యక్షులు రవికంటి చంద్రశేఖర్ జిల్లా విభాగాల నాయకులు గంప కృష్ణమూర్తి, చింత రాజేంద్రప్రసాద్, పుల్లూరి శివకుమార్, అర్వపల్లి హరికిరన్, అయిత పురుషోత్తం, సోమ శివకుమార్ తదితరులు హర్షం తెలియజేశారు.



# మహిళా సాధికారతకు వేదికగా ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం

- జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు తుది దశకు
- నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావులేదు
- మహిళల శిక్షణకు, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురా వాలి
- జిల్లా కేంద్రం లో గాంధీ నగర్ ఏ రియాలో తుది దశకు చేరుకున్న ఇందిరా మహిళా శక్తి భవన సముదాయ పనులను కలెక్టర్ పరిశీలన
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29

తెలంగాణలో మహిళా సాధికారతకు వేదికగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరితగతిన. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని. ధ్యాన్చంద్ చౌరస్తా ఏరియా దగ్గర ఉన్న గాంధీనగర్ ఏరియాలో నిర్మాణం తుది దశకు చేరుకున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనుల సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ.ఈ నరసింహులు తో కలిసి పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్లతో మంజూరై ఇందిరాస్ మహిళా శక్తి భవనం నిర్మాణం చేపట్టి తుది దశకు చేరుకుందని ఇంకా మిగిలి ఉన్న పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని, మహిళల శిక్షణకు, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనాన్ని ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక వసతుల పనులను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ఈ పరిశీలనలో పంచాయతీ రాజ్ ఈఈ నరసింహులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.






# నీట్ పేపర్ లీకేజీపై యువజన కాంగ్రెస్ నిప్పులు:

సిద్దిపేటలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 29

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నీట్ (NEET) పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ శ్యాంసుందర్ రెడ్డి గారు మరియు సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి గారి సంయుక్త ఆధ్వర్యంలో సిద్దిపేట పాత బస్టాండ్ సర్కిల్ వద్ద భారీ నిరసన ప్రదర్శన (ప్రొటెస్ట్) నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సెక్రటరీలు .సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు హుస్నాబాద్ నియోజకవర్గ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు, మండల కమిటీ సభ్యులు మోత్కూరు యాదగిరి నాయిని ప్రవీణ్ బేళ్లే మధు ప్రశాంత్ యాదవ్ షారుక్ ఖాన్ రఘుపతి తదుపరి నాయకులు పాల్గొన్నారు.
సమావేశం మరియు నిరసనలో

**డిమాండ్లు:**
మోడీ, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ, నీట్ ప్రశ్నాపత్రాన్ని లీక్ చేసినందుకు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు జాతీయ విద్యాశాఖ మంత్రి తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ కార్యాచరణ: ఈ అన్యాయంపై యువజన కాంగ్రెస్ గ్రామస్థాయి వరకు పోరాటాన్ని తీసుకెళ్తుందని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో అవగాహన: కాంగ్రెస్ పార్టీ విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలబడి చేస్తున్న పోరాటాలను, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గ్రామస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని, గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల మద్దతు కూడగట్టాలని ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి చర్యలపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు...



# నర్సాపూర్‌లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

- శాంతిభద్రతల పరిరక్షణకు అప్రమత్తంగా ఉండాలి
- బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29


శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లు, ఈద్గాలు, మసీదులు, రద్దీ ప్రాంతాలు, సున్నిత ప్రాంతాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఇటీవల జరిగిన బక్రీద్ పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పికెటింగ్ పాయింట్లు, చెక్‌పోస్టులు, రాత్రి గస్తీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి చిన్న సమాచారాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి సామరస్య వాతావరణాన్ని కాపాడాలని కోరారు.ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అదనపు ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ జాన్ రెడ్డి, ఎస్ఐ రంజిత్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.








# మహిళా సంఘాలకు రూ1.37 కోట్ల చెక్కుల పంపిణీ





**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 29:**

మహిళలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు మండల కేంద్రమైన నంగునూరులోని శుక్రవారం స్వయం సహాయక సంఘాల మార్కెటింగ్ కమిషన్ చెక్కులతో పాటు, బ్యాంకు రుణాలకు సంబంధించిన రూ.1.37కోట్ల చెక్కులను అందించారు. స్వయం సహాయక సంఘాల వారోత్సవాల్లో భాగంగా నంగునూరులోని ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వీటిని మహిళలకు అందించారు. మార్కెటింగ్ కమిషన్ రూ.28,00,786లు, బ్యాంకు రుణాలు రూ.1,09,00,000 ల చెక్కులను స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్ నిర్వహణను అప్పగిస్తోందని తెలిపారు. దీంట్లో భాగంగానే మండలానికి ఆర్టీసీ బస్సు కేటాయించిందన్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లి సోలార్ ప్లాంట్ నంగునూరు మండలానికి కేటాయించేలా కృషి చేస్తామని తెలిపారు. నంగునూరులో రూ.50 లక్షలతో ఆదర్శ మహిళా గ్రామ సంఘం భవనం నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి, సర్పంచ్ సనాదుల బాలపోచయ్య, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హవేలిఘనపూర్ పరిధిలోని సీడ్స్ & ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు






**- నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులపై కఠిన చర్యలు తప్పవు :**
**- ఎస్సై సత్యనారాయణ**
**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29**

హవేలిఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీడ్స్ & ఫర్టిలైజర్ షాపుల్లో ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎంఆర్ఓ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.షాపుల్లోని స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్ తదితర రికార్డులను పరిశీలించి, విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు, కాలం చెల్లిన ఉత్పత్తులతో రైతులను మోసం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని సూచించారు. నాణ్యతలేని లేదా కాలం చెల్లిన విత్తనాలు కొనుగోలు చేయవద్దని అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా పురుగుమందులు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తరచుగా షాపులపై తనిఖీలు కొనసాగుతాయని, రైతులను మోసం చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# రాచకొండ పూర్వపు బాటను పర్యాటక మార్గంగా తీర్చిదిద్దండి

తెలంగాణ రాష్ట్రంలోనే పేరుగాంచిన చరిత్రక నేపథ్యం కలిగిన, ప్రకృతి రమణీయతకు మారు పేరుగా ఉన్న రాచకొండ.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలో ఉంటుంది. పూర్వపు 20 ఏళ్ల కిందటి వరకు రాచకొండ కు వెళ్లాలంటే సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం నుండి కాలినడకన కొచ్చేరువు రోడ్డు నుండి ప్రభుత్వ నక్షబాట కాచబండల మీదుగా గన్నేర్ల, మోకాళ్ళ కురుమ, వీరన్న పాల్లు( కోనేరు) మీదుగా రాచకొండ కు చేరుకునేది, ఇటు వైపుగా రవాణా సౌకర్యం అప్పట్లో అంత లేకపోవడంతో ఇదే మార్గం గుండా ఆరుట్ల, మంచాల, గున్ గల్, రాయపోలు,ఇబ్రహీంపట్నం ప్రాంతాలకు కాలినడకన వెళ్లేవాళ్లు ప్రజలు. రోడ్డు మార్గం లేనంతవరకు ఇక్కడి నుండే ప్రయాణం సాగించేవారు అందరూ. ఎప్పుడైతే సంస్థాన్ నారాయణపురం నుండి వెంకబావితండా,అల్లాపురం మీదుగా రాచకొండకు ఆర్ అండ్ బి రోడ్డు మార్గం ఏర్పడిందో నాటి నుండి కాలినడకన ప్రయాణించే రోడ్డు బాట మరుగున పడింది. అటువైపుగా వ్యవసాయదారులు,భూములు ఉన్న రైతులు తప్ప పెద్దగా ప్రజలు ఆ వైపుగా నడిచిన పరిస్థితులు లేవు. సంస్థాన్ నారాయణపురం నుండి రోడ్డు మార్గం ద్వారా చుట్టూ తిరిగి రాచకొండకు చేరుకుంటే 15 కిలోమీటర్లు వస్తుంది.అదే పూర్వపు మట్టి రోడ్డు నుండి వెళ్తే 5 కిలోమీటర్లు వస్తుంది దాదాపు 10 కిలోమీటర్ల వ్యత్యాసం కనిపిస్తున్న తరుణంలో పూర్వపు కాలినడకన మట్టిబాటని అటువైపు భూములు ఉన్న రైతులు కొంతమేరకు చదును చేసుకుని వాహనాల రాకపోకలు సాగే విధంగా కొంతమేరకు వారి




సోంత నిధులతో బాగు చేసే ప్రయత్నం చేశారు. కానీ పూర్తిస్థాయిలో జరగలేదు. కాబట్టి ప్రభుత్వం ఇట్టి బాటను కాచబండ మీదుగా గన్నేర్ల వరకు బాటకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించి రాకపోకలకు అసౌకర్యం కలిగించే రాళ్లను తొలగించాలె జాతీయ ఉపాధి హామీ పథకం కింద ముందుగా ఇరువైపుగా పెరిగిన పిచ్చి చెట్లను బాటలో అడ్డంగా ఉన్న రాళ్లను తీసి చదును చేయాలి. బాట మధ్యలో పడిన పెద్ద పెద్ద రాళ్లను తొలగించి రాకపోకలు దిచక్ర వాహనాలు, ట్రాక్టర్లు వెళ్లే విధంగా చేసినట్లయితే ఎంతోమందికి రైతులకు,ప్రజలకు,రాచకొండ కు వెళ్లే ప్రకృతి ప్రేమికులకు ఇటువైపుగా వెళ్లేందుకు చాలా సులువుగా ఉంటుంది.ఆరుట్ల, గున్ గల్, రాయాపోల్, మంచాల ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు కూడా ఇటువైపుగా వెళ్తే అతి తక్కువ సమయంలో గమ్యాన్ని చేరుకునే వెసులుబాటు ఉంటుంది. ఆధ్యాత్మికంగా ప్రశాంతతని కోరుకునే భక్తులు కాలినడకన రాచకొండకు ఈ మార్గాన వెళితే చాలా దగ్గరవుతుంది. మంచి ప్రకృతి వాతావరణంలో ప్రయాణిస్తే మనసుకు మంచి ప్రశాంతత కూడా లభిస్తుంది.నేటి విద్యార్థిని, విద్యార్థులు రాచకొండ ప్రకృతి అందాలను, రాజుల కాలం నాటి చారిత్రక కట్టడాలను చరిత్రను తెలుసుకునేందుకు ఇటువైపుగా వెళితే నాటి జ్ఞాపకాలను పూర్వపు విషయాలను చరిత్రను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే కాచబండల నుండి గన్నేర్ల ల వరకు దాదాపు కిలోమీటర్ మేర రోడ్డు సౌకర్యం కొంత ఇబ్బందిగా ఉంది తర్వాత కొంత వ్యవసాయ భూములున్న రైతులు కొంతమేరకు చదును చేసుకుని బాగు చేశారు. కాబట్టి మిగిలిపోయిన కొంత భాగాన్ని ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా బాటకు ఇరువైపులా బాటకు అడ్డంగా మొలసిన పిచ్చి మొక్కలను తీసేసి,మార్గ మధ్యలో ఉన్న రాళ్లను తొలగించి చదును చేసి రాకపోకలకు సౌకర్యం గా ఉండే విధంగా చేయాలని కోరుకుంటున్నారు ప్రజలు.

ఇట్లు
గుండమల్ల సతీష్ కుమార్.
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
94931 55522.



# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



**- రైతులకు ఇబ్బందులు కలిగితే వెంటనే స్పందించాలి**
**- వడ్ల కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలి**
**- నర్సాపూర్‌లో రైస్ మిల్లులను పరిశీలించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**
**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29**

రైతుల నుంచి వడ్ల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించి వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సూచించారు. శుక్రవారం నర్సాపూర్ ప్రాంతంలోని పలు రైస్ మిల్లులను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లుల్లో వడ్ల నిల్వ, ప్రాసెసింగ్ విధానం, రోజువారీ వడ్ల స్వీకరణ, లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి సాధ్యమైనంత ఎక్కువ వడ్లను ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని మిల్ యాజమాన్యాలకు సూచించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ




రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వడ్ల నిల్వ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తడిసిన ధాన్యం వల్ల రైతులు నష్టపోకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, లోడింగ్, అన్‌లోడింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిస్థితులను స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోజువారీ వడ్ల కొనుగోలు, రవాణా వివరాలను నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట డియస్పి నరేందర్ గౌడ్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాం

**- ఇప్పటికే 1.8 లక్షల క్వింటాళ్ల వడ్లు,**
**- 23వేల క్వింటాళ్ల మొక్కజొన్నలు కొనుగోలు చేశాం***
**- 24 గంటల లోపే రైతులకు చెల్లింపులు జరుగుతున్నాయి**
**- బియ్యపు మిల్లులు నిండితే మార్కెట్ గోదాముల్లో ధాన్యం నిల్వ**
**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 29:**

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వడ్లు, మొక్కజొన్నల కొనుగోళ్లలో వేగం పెంచామని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలియ జేశారు. సిద్ధన్నపేట మార్కెట్ యార్డుతో పాటు ఘనపురంలోని కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు ప్రక్రియను మరో వారంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో 1,80,560 క్వింటాళ్ల వడ్లు, 24,060 క్వింటాళ్ల మొక్కజొన్నలు కొనుగోలు చేశామని చెప్పారు. రవాణాలో ఆలస్యం, లారీల కొరత, తేమ శాతం పేరుతో కోతలు లేకుండా చూస్తున్నామన్నారు. ధాన్యం కొనరేమోనని రైతులు ఆందోళనలు, చెందవద్దని అందరి ధాన్యం కొనుగోలు చెస్తామని తెలిపారు. ధాన్యం నిలువల కోసం అదనంగా గోదాములు ఏర్పాటు చేశామని తెలిపారు. బియ్యపు మిల్లుల్లో నిల్వ చేసే స్థలం లేకపోతే మార్కెట్ గోదాముల్లో ధాన్యం నిలువ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వర్షాలకు వడ్లు తడిసినప్పటికీ, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు సేకరిస్తామని తెలిపారు.ఇప్పటి దాక సేకరించిన ధాన్యానికి 24 గంటలలోపే డబ్బులు చెల్లించి ఇది



పూర్తిగా రైతుల ప్రభుత్వమని రుజువు చెసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ గంగుల రవి, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, కాంగ్రెస్ నాయకులు బస్వరాజు రాములు, ఆరెపల్లి సురేశ్, పంగ రాజశేఖరరెడ్డి, మహబూబ్, సుంకరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- 63,869 రైతుల నుండి 2,97,719.360 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**- 45,458 రైతులకు. 490.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ**
**- 35 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తి ముగించడం జరిగింది**
**- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి**
**- ధాన్యం రవాణాకు మరిన్ని అదనపు వాహనాలను కేటాయించాలి**
**- కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, వాహనాలను సిద్ధంగా ఉంచాలి**
**- ఇసుక ట్రాక్టర్లను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలి**
**- కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలి**
**- కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి**
**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**
**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 29**

శుక్రవారం, జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీసర్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 63,869 రైతుల నుండి 2,97,719.360 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు45,458 రైతులకు. 490.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, 35 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తిచేసుకుని మూసివేయడం జరిగిందన్నారు. ధాన్యం రవాణాకు అదనంగా ట్రాక్టర్లు, లారీలను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ధాన్యం రవాణా, కొనుగోళ్ల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి కేంద్రంలో అవసరమైన వాహనాలు, హమాలీలు అందుబాటులో ఉంచి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు ఆలస్యం కాకుండా, ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. లక్ష్యాల వారీగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొనుగోలు కేంద్రాల



పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.